మహిమలు వర్ణింప మనుజుల తరమె ?
కడు నర్థి నుత్పత్తికర్త నాబ్రహ్మ
పడి బ్రహ్మ మను బ్రహ్మవాదులఁ ద్రుంచి
హరభక్తి యుత్పత్తి కధిపతి నాఁగఁ
బరఁగెఁ దాఁ దొల్లి శ్రీపతి పండితయ్య ;
స్థితికర్త హరి నుమాపతికి మ్రొక్కించి
స్థితి విష్ణువాదులఁ గీటడఁగించి,
చెనసి భక్తిక్రియా స్థితికర్త యనఁగఁ
జనియెను లెంక మంచన పండితయ్య,
¹గాథగా సంహారకర్తయ యనుచు
సాధారణముగ నీశ్వరుఁ బల్కుభక్తి
దూరాన్యసమయసంహారుఁడై చనియె
శూరుండు మల్లికార్జునపండితయ్య ;
ఖ్యాపితభక్తికిఁ గారణపురుషు
లై పండితత్రయం బన భువిఁ జనియెఁ ;
వనరు నీ పండితత్రయములో మాన్యుఁ
డన నొప్పు మల్లికార్జున పండితయ్య ;
అట్టి పండితమల్లికార్జును మహిమ

---

౧. గాథమై (వ్రా; య). సం.–" సంహారకర్తైవ మహాదేవ ఇత్య సమంజసం వచ శ్శాస్త్రపరిజ్ఞాన మవిజ్ఞాయ వదంతి యే". ౨. చరిత.

శ్రీనీలగళుఁడు భవానీశుఁ డీశుఁ
డానందలీలమైఁ దానారగించి
వెలఁదికి నాసామవేదికిఁ గరుణ
దళుకొత్తఁ [1]దమప్రసాదముఁ గృపఁ[2]జేసి
బలసి యంతకుమున్న ప్రమథులు రుద్రు
లలరుచు నిరుగెలంకులఁ జేరి కొలువ
ముందట నందాద మ్రొక్కుచు భక్త
సందోహ మచలితానందంబుఁ బొంద
శ్రీవాగ్వధూనాథ జిష్ణులు నవిక
లావరణస్థులై యభయముల్ వేఁడ
మస్తకవిన్యస్తహస్తులై మునులు
ప్రస్తుతం [3]బెట్టఁగి ప్రశస్తులు సేయ
నారంగఁ జండకీర్త్యాదులు సెలఁగ
వారివారికయి కైవారముల్ సేయ
శివదుందుభులు మ్రోయ [4]దివిఁ బుష్పవృష్టి
యవిరళంబై కుర్య నంతభగ్గుండు
వెలయంగ మును సామవేదియజ్ఞమున
కలరుచు నేతెంచి యట్లున్న భూసు
రావలి ముప్పదియాఱూళ్ల వారు

---

౧. నా. ౨. సేయ; సేసె. ౩. బైనట్టి ప్రస్తుతుల్. ౪. భువి.

